ప్రాణమయ కోశం, ఆనందమయ

శరీరంలో చాలా కోశాలున్నాయి - మనో కోశం, అన్నకోశం, జ్ఞానకోశం ఇలా 5 ఉన్నాయి. వాటన్నింటికి అధిపతి అమ్మ. రాజ్యలక్ష్మి కోశనాథా అని ఈ రెండు పేర్లు పక్కన ఎందుకు ఉంటాయి అంటే రాజ్యలక్ష్మి అంటే ఒట్టి రాజ్యానికి మాత్రమే అధిపతి కాదు, మిగిలిన కోశాలన్నింటికి కూడా అమ్మే అధిపతి అని అర్థం.

6th Dec-2010 Monday.

(692) చతురంగ బలేశ్వరీ

చతురః, అంగ, బలేశ్వరీ - నాలుగు బలాలు కలిగినది అమ్మ.
ఎవరికైనా 4 బలాలు ఉండాలి (యుద్ధం చేసే వాళ్ళకి)
① రథ బలం ② అశ్వ బలం ③ గజ బలం ④ పదాతి బలం.
ధర్మం, కామం, అర్థం, మోక్షం - ఈ నాలుగింటి మీద మనకి అదుపు ఉండేలా చేస్తుంది అమ్మ.

అర్థ కామం → ప్రయోజనం.
ఈ రెండింటితో మాత్రమే నడిచే యుగం కలియుగం.
అర్థం - డబ్బు, సంపద.
కామం - కోరిక.
అర్థకామాలు రెండింటికి ప్రేయస్సు అని పేరు. ప్రేయస్సు అంటే లౌకిక సుఖాన్ని ఇచ్చేవి.
ప్రేయస్సుకి, శ్రేయస్సుకి చాలా తేడా ఉంది.
ప్రేయస్సు - లౌకిక సుఖం.
పురుషార్థాలు అంటే నాలుగు అవయవాలు. ఇవన్నీ సరిగ్గా ఉండేలా చూసేది అమ్మ.
నాలుగు విధాలైన బలాలలో అమ్మ ఎప్పుడూ సంచరిస్తూ ఉంటుంది అని ఈ నామం అర్థం.
అమ్మ చేతిలో నాలుగే ఆయుధాలు ఉంటాయి. ఒక చేతిలో విల్లు, మరో చేతిలో పాశం, మరో చేతిలో అంకుశం, మరో చేతిలో బాణం ఉంటాయి.
ఒకవేళ మన మనస్సులో చెడు ఆలోచనలు వస్తే ఆ బాణం, విల్లు ఉపయోగించి, బాణం ప్రయోగించి మన మనస్సుని అదుపులో ఉంచుతుంది అమ్మ. ఒకవేళ మరల చెడు దారిలో వెళ్తుంటే మనల్ని అంకుశంతో అదుపు చేస్తుంది. ఒకవేళ మనం చెడు పనులు చేస్తే పాశంతో కట్టివేస్తుంది అమ్మ.

8th Dec-2010

No program - 7th Dec. 2010 - Tuesday
Wednesday

(693) సామ్రాజ్య దాయినీ

దాయినీ - అంటే ఇవ్వడం అలవాటుగా కలిగినది.
సామ్రాజ్యాన్ని ఇచ్చేది - సామ్రాజ్య దాయినీ.
సామ్రాట్ అయిన వ్యక్తి చేసే పని సామ్రాజ్యం.
రాజు యొక్క పని రాజ్యం చేయడం. ఎలాగైతే ఒక ఉద్యోగస్థుడు చేయాల్సిన ఉద్యోగ పని చేస్తాడో అలాగే రాజు యొక్క పని రాజ్యం చేయడం.
రాజు తప్పనిసరిగా చేయవలసిన యాగాలు రెండు. అవి ① రాజసూయ యాగం ② అశ్వమేధ యాగం.
ఒకసారి రఘుమహారాజు యాగం చేయసాగారు. ఆ అశ్వాన్ని ఇంద్రుడు పట్టుకుపోయాడు. ఆ అశ్వాన్ని వెతుకుతూ రఘుమహారాజు ఎక్కడెక్కడో తిరగసాగారు. అలా వెతుకుతూ ఉండగా కామధేనువు కనిపించింది. అది ఒక చోట మూత్రించింది. ఆయన ఆ మూత్రాన్ని కళ్ళకు రాసుకుని దణ్ణం పెట్టారు. అంతే వెంటనే ఆ అశ్వాన్ని ఎక్కడ ఎలా ఎవరు తీసుకెళ్ళారో కనపడింది. ఇదంతా అమ్మని ప్రార్థించాక జరిగింది. ఆ తర్వాత ఆయన ఒక బాణం ~~వే~~ విడిచిపెట్టారు, ఆ బాణం విడిచిన వెంటనే ఆ అశ్వాన్ని తెచ్చి ఆ యాగం దగ్గర పెట్టారు ఇంద్రుడు.
సామ్రాజ్య దాయినీ అంటే ఉన్న ~~రా~~ సామ్రాజ్యాన్ని పోకుండా కాపాడుతుంది అమ్మ.

సతి సావిత్రి, సతి అనసూయ వీళ్ళందరూ యమధర్మరాజుని వరాలు అడిగినప్పుడు, వాళ్ళు అమ్మవారి భక్తులు కాబట్టి వాళ్ళకి వరాలు ఇవ్వడానికి యమధర్మరాజు ముందు అమ్మవారిని వాళ్ళకి ఈ వరం ఇవ్వడము సబబేనా అని అడిగి, అమ్మ సమ్మతించాక ఇచ్చేవాడు.
శరీరం అనేది మహారాజు - ~~సత్వ~~ కర్మేంద్రియాలు - రాజులు, జ్ఞానేంద్రియాలు - సామంత రాజులు; అమ్మని మన శరీరాన్ని అంటే సామ్రాజ్య పాలనని మనం సరిగా చేయడంలో అమ్మని మార్గదర్శకురాలిగా ఉండమని ప్రార్థిస్తూ సామ్రాజ్య దాయిన్యై నమః అని ప్రార్థించాలి.

[illegible]

Thursday

(894) సత్యసంధా.

సత్య - సత్యమే

సంధా - తన ప్రతిజ్ఞగా కలిగినది.

కాలాలలో మార్పు లేకుండా ఏం ఉంటుందో, అది, సత్యము అంటారు

ఉదా: సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.

17,28,000 సం॥రాలు - కృతయుగం.

సమయ నియమం భారతీయులు పాటించరు అని అంటారు కాని అది అసత్యం. అసలు సమయ నియమం గురించి అందరికీ చెప్పింది భారతీయులు. దానికి సాక్ష్యమే ఘడియలు, రాహుకాలు ఇవన్నీ..

ఒకసారి దేవతలు, రాక్షసులు యుద్ధం చేయసాగారు. అప్పుడు దేవతలందరూ అమ్మని వెళ్ళి సాయం కోరారు. అప్పుడు అమ్మ వాళ్ళందరికీ నేను వధిస్తాను అని మాట ఇచ్చింది. అలా అమ్మ రాక్షసులందరినీ వధించసాగింది. వెంటనే రాక్షసులు శుక్రాచార్యుడి దగ్గరకి వెళ్ళి ఏం చేయాలో అడిగారు. ఆయన నేను తపస్సు చేసి శంకరుడిని వరాలు అడిగి వస్తాను అప్పటివరకు మీరు సన్యాస వేషధారణలో వ్రతాలు పఠించండి లోలోపల అని చెప్పి వెళ్ళాడు. ఆయన వెళ్ళి వచ్చేలోగా ఇంద్రుడు శుక్రాచార్యుడి వేషంలో రాక్షసుల దగ్గరకు వెళ్ళి, నేనే శుక్రాచార్యుడిని అని చెప్పి, ఆ రాక్షసుల బుద్ధిని దేవతలకి అనుకూలంగా మార్చివేసాడు. ఈలోగా రాక్షసుల సంఖ్య తగ్గి దేవతల సంఖ్య పెరిగింది.

Imp. "సర్వ వ్యాధి ప్రశమని, సర్వ మృత్యు నివారిణి" అని అమ్మని ప్రార్థిస్తే, అమ్మ మన మాంగల్యాన్ని తప్పకుండా కాపాడుతుంది.

ధర్మం చర - అంటే ధర్మం బాటలో నడవడం.

ఆ రాక్షసులలో కొందరిని సంహరించడానికి కుమారస్వామి దగ్గర నుంచి బల్లెంను, శంకరుడి దగ్గర నుంచి త్రిశూలాన్ని, విష్ణుమూర్తి దగ్గర నుంచి సుదర్శన చక్రాన్ని, అలా అందరి

దేవతలు శివశక్తి చెందిన ఆయుధాల్ని తను స్వీకరించి
అందరినీ వధించి మళ్ళీ వాళ్ళందరి ఆయుధాల్ని
వాళ్ళకిచ్చేసింది. వాళ్ళందరూ అమ్మ దగ్గరే వాళ్ళవాళ్ళ
ఆయుధాల్ని ఉంచేమని అన్నారు కానీ అలా కాకుండా
అమ్మ సర్వసంధా కొట్టి మళ్ళీ వాళ్ళని వాళ్ళకిచ్చేసింది.

10th-Dec-2010.
(695)

Friday

సాగర మేఖలా
అంటే సాగరమే వడ్డాణంగా కలిగినది అని అర్థం.
సాగరం వడ్డాణంగా కలిగినది భూమి ; కాబట్టి అమ్మ
నడుము భూమి అంటే, ఆ నడుము భాగంలో
అంటే భూమి మీద మనం ఉంటాం అని అర్థం.
భూః పాదౌ యస్య నాభిర్వియదసుర - - -
- - - - - - - - - -
- - - - - - విష్ణుమీశం నమామి.

ఆ శ్లోకంలో విష్ణుమూర్తి యొక్క పాద భాగం
భూమి, ఆయన శ్వాస (ఉచ్ఛ్వాస, నిశ్వాస)
వాయువు అయ్యింది మనకు ఎడమ కన్ను
చంద్రుడు, కుడి కన్ను సూర్యుడు, కుడి చెవి
దక్షిణ దిక్కు చివర వరకు, ఎడమ చెవి ఉత్తర దిక్కు
చివర వరకు, పైగా చీమ చిటుక్కు మన్నా
శబ్దం కూడా ఆయనకు తెలుస్తుంది, ఆయన
శిరస్సు స్వర్గంలో ఉంటుంది, ముఖం అంటే ఆయన
నోరు ఎప్పుడూ అగ్నిని వెదజల్లుతూ ఉంటుంది,
అంటే అసలు అగ్ని ఈ లోకంలో అన్నింటికన్నా
పవిత్రమైనది. ఆయన మాట్లాడేవి అన్నీ అగ్నితో
సమానం అని అర్థం. ఈ లోకం అంతా ఆయన అస్తి,
ఆయన ఉదర భాగంలో (పొట్ట కడుపులో) నిండి
ఉంటుంది. స్వర్గలోకంలో ఉండేవారు — సుర,
మానవులు — నర, ఆకాశంలో ఎగిరేవి — ఖగ, ఆవులు — గో
గంధర్వులు -, భోగి, గంధర్వులు, దైత్యాః. నారాయణుడి
శరీరం మొత్తం ఒక అంతఃపురం లాగా అనుకుంటే అప్పుడు



సప్తగిరి

తిరుమల తిరుపతి దేవస్థానములు
సచిత్ర మాస పత్రిక

సెప్టెంబరు 2011 వెల రూ.5/-

శ్రీవారి బ్రహ్మోత్సవం! లోకానికి దివ్యోత్సవం!!

(29-9-2011 - 7-10-2011)



పెద్దశేష వాహనం

శేషవాహనం ముఖ్యంగా దాస్య భక్తికి నిదర్శనం. ఆ భక్తితో పశుత్వం తొలగి మానవత్వం, అందుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయి.



చిన్నశేష వాహనం

చిన్నశేష వాహనాన్ని సందర్శించిన భక్తులకు కుండలినీ యోగసిద్ధి ఫలం లభిస్తుంది.

ముత్యపు పందిరి వాహనం

జ్యోతిశ్శాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను ప్రశంసిస్తున్నది. ఇంతటి ప్రశస్తమైనటువంటి ముత్యాలను పందిరిగా రూపొందించిన వాహనంలో ఏడు కొండలస్వామి ముచ్చటగా ఊరేగుతాడు.





హంస వాహనం

బ్రహ్మోత్సవాలలో రెండవరోజు రాత్రి మలయప్పస్వామి వీణాపాణియై సరస్వతీ మూర్తిగా దర్శనమిస్తారు.

ఉపనిషత్తులు "హంసస్సు పరమేశ్వరః" అని ఉద్ఘోషించాయి.

సింహ వాహనం

"మృగాణాం చ మృగేంద్రోऽహం" అని గీతాచార్యుడు "నేను మృగాలలో సింహాన్ని" అని తన విభూతిని తెలియజేశాడు. ధర్మ రక్షణకై నృసింహ స్వరూపాన్ని ధరించిన స్వామి ఈ ఉత్సవాలలో సింహాన్ని అధిష్ఠించి ఊరేగడం - దుష్టజన శిక్షణకు, శిష్టజన రక్షణకు సంకేతం.



గరు...

...వాహ...

గరుడసేవ ...

గరుత్మంతుడే ...

వాహనం. ఉం...

ఉత్సవాలన్నిం...









కల్పవృక్ష వాహనం

కల్పవృక్షం వాంఛిత ఫలాల నన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్ప వృక్ష వాహనాన్ని ఆరోహించి నాలుగవరోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు కనువిందుగా దర్శనమిస్తాడు శ్రీనివాసుడు.

సర్వభూపాల వాహనం

బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజు రాత్రి మలయప్పస్వామి సర్వ భూపాల వాహనంపై విహరిస్తారు. సర్వభూపాలురూ వాహన స్థానీయులై భగవంతుని తమ భుజస్కంధాలపై ఉంచుకొని విహారింప జేస్తారు.

పల్లకి

బ్రహ్మోత్సవాలలో ఐదవ నాటి ఉదయాన అపద్ధర్మముక్కుల వారు మోహిని రూపం వహించి శృంగార రసాధిదేవతగా భాసిస్తూ దర్శనమిస్తాడు. ప్రక్కనే స్వామి దంతపు పల్లకిపై వెన్నముద్ద కృష్ణుడై మధుర స్వరనాదంతో భక్తుల విందుగావిస్తూ ఆలయం నుండి విచ్చేస్తారు.

...వాహనం

...బ్రహ్మోత్సవాలలో
...ది ముఖ్యమైనది.
...శ్రీమహావిష్ణువుకు నిత్య
...గరుడోత్సవానికి ఇతర
...ప్రాముఖ్యం.



హనుమద్వాహనం

ఆంజనేయుడు వేంకటాద్రి వాసుని మూపున వహించి మాడ వీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి హర్షోత్కర్ష ఆపాదిస్తుంది. హనుమంతుడు చిరంజీవి. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో గరుత్మంతుని పెరియతిరువడిగా, ఈ హనుమంతుని సిరియ తిరువడిగా కీర్తిస్తున్నారు.



గజ వాహనం

శ్రీ వేంకటేశ్వరస్వామి గజ వాహనా రూఢుడై తిరువీధులలో తిరగడం భక్తులకు మరవురాని మంగళ దృశ్యం. స్వామి గజవాహనాన్ని అధిష్ఠించిన రోజేకాక, ప్రతిరోజూ బ్రహ్మోత్స వాలలో వాహనసేవ సమయంలో దేవస్థానం గజరాజులు పాలు పంచుకొంటాయి.



హనుమద్వాహనం

ఆంజనేయుడు వేంకటాద్రి వాసుని మూపున వహించి మాడ వీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి హర్షోత్కర్ష ఆపాదిస్తుంది. హనుమంతుడు చిరంజీవి. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో గరుత్మంతుని పెరియతిరువడిగా, ఈ హనుమంతుని సిరియ తిరువడిగా కీర్తిస్తున్నారు.



గజ వాహనం

శ్రీ వేంకటేశ్వరస్వామి గజ వాహనారూఢుడై తిరువీధులలో తిరగడం భక్తులకు మరవురాని మంగళ దృశ్యం. స్వామి గజవాహనాన్ని అధిష్ఠించిన రోజేకాక, ప్రతిరోజూ బ్రహ్మోత్సవాలలో వాహనసేవ సమయంలో దేవస్థానం గజరాజులు పాలు పంచుకొంటాయి.

సూర్యప్రభ వాహనం

సూర్యప్రభను అధిష్ఠించి స్వామి కలియుగ వైకుంఠంగా ప్రసిద్ధమైన తిరుమలలో ఊరేగడం ఆనందదాయకం. సూర్యుడు కర్మసాక్షి; ప్రత్యక్షదైవం. ఆ సూర్య భగవానుని ప్రభ ఉద్దీపిస్తూ శ్రీ వేంకటేశ్వరునితో ముందుకు సాగటం ముదావహం.





అశ్వ వాహనం

ఏడుకొండలవాడు తిరువీధులలో అశ్వారూఢుడై విహరిస్తాడు. అశ్వములలో నేను ఉచ్చైశ్శ్రవమనే అశ్వాన్ని అని భగవానుడు గీతలో పేర్కొన్నాడు గదా. పద్మావతీ శ్రీనివాసుల తొలి చూపులు కలిసిన ప్రణయవేళ, పరిణయవేళ సాక్షిగా నిలిచినది అశ్వమే.



చంద్రప్రభ వాహనం

స్వామికే సూర్యచంద్రులు రెండు నేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన జగన్మయుడు శ్రీనివాసుడు రాత్రి చంద్రప్రభలో విహరిస్తూ భక్తుల నేత్రాలకు పరమానందం ప్రసాదిస్తున్నాడు.

SAPTHAGIRI (TELUGU)
ILLUSTRATED MONTHLY
Published by Tirumala Tirupati Devasthanams



Regd. with the Registrar of Newspapers
under "RNI" No.10742, Regd.No.TRP/10 - 2009-2011 Licenced to
post without pre-payment No.PMGK/TECH/TPT-37

ప్రపంచంలో ఉన్న జీవులన్ని సరిగ్గా లెక్కిస్తే 7 ~~రకాలు~~ అవస్థలలో సరిపోతాయి

అవి: ① సుర - స్వర్గలోక వాసులు
② నర - నరులు
③ ఖగ - పక్షులు
④ గో - గోవులు
⑤ భుజగ - పాములు (అన్ని రకాల పాములు)
⑥ గంధర్వ - గంధర్వ లోకం (అందగాళ్లు ఉండేలోకం)
⑦ దైత్యాః - రాక్షస జాతి ఉండే లోకం.

మూడు భువనాలు నీ శరీరంలో కలిగి, ఈ ప్రపంచాన్ని పాలించే నీకు నమస్కారం అని అర్థం ఈ శ్లోకానికి.

అమ్మవారి శిరం - స్వర్గం - సత్యలోకం.
నుదురు - తపో
జనో - కనులు
గ్రీవ - స్వర్లో మహో
చుబుకం - సువర్లో
కంఠం - మా భువో
కంఠం మరియు భుజాలు కలిగే చోటు - భూలోకం.

అష్టాంగ పూజ అంటే అష్ట, అంగ పూజ. అంటే అష్ట అంటే ఎనిమిది, అంగ పూజ - అంగాల పూజ చేద్దాం అని అర్థం.

మనం అమ్మకి నమస్కారం ~~పూ~~ చేసేటప్పుడు అమె పాదాల మీద పుష్పాలు పెట్టి అమ్మ ఎడం కాలిమీద మన కుడి చేతిని, అమ్మ కుడి కాలి మీద మన ఎడం చేతిని పెట్టి నమస్కరించాలి, మనం అమ్మ పాదాలు కళ్లలో కనిపించేలాగా భావించి నమస్కరించాలి. అలాగే అమ్మ నడుం భాగానికి నమస్కరించేటప్పుడు అమ్మ నడుం చుట్టూరా పుష్పాలు పెట్టి భూలోకంలో ఉన్నందుకు అమ్మ నడుం భాగానికి పూజ చేసే అదృష్టం కలిగింది అని భావించి చేయాలి.

13th-12-2010 Monday

(696) దీక్షితా: -(బాలా గణపతి నామం)

దీక్ష ద్వారా తనను పొందగలిగేది అని అర్థం.
దీక్ష యందు ఉండేది అని అర్థం.
9 పద్ధతులు ఉన్నాయి భగవంతుడిని వశం చేసుకోవడానికి. అవి:

1) శ్రవణం - వినడం. ఉదా: పరీక్షిత్.
2) దాసత్వం - దాస్యం. ఉదా: ఆంజనేయుడు - రాముడు.
3) వందనం - నమస్కరించడం. ఉదా: అక్రూరుడు - కృష్ణుడు.
4) అర్చనం - అర్చన చేయడం. ఉదా: అంబరీషుడు - నారాయణుడు
5) సఖ్యం - స్నేహం. ఉదా: అర్జునుడు - కృష్ణుడు
6) ఆత్మనివేదనం. ఉదా: భీష్ముడు, విదురుడు - కృష్ణుడు.
7) సంకీర్తనం - ఉదా: నారదుడు - కృష్ణుడు.
8) సేవా భక్తి - ఉదా: రుక్మిణీ దేవి - కృష్ణుడు.
9) చింతనంబు - ధ్యానం. ఉదా: ప్రహ్లాదుడు - నారాయణుడు

అమ్మ గురించి ఉపన్యాసాలు చదవడం సఖ్య దీక్ష.
అమ్మ ప్రసంగాలు ఎక్కడ జరుగుతున్నా వెళ్ళి వినడం శ్రవణ దీక్ష.
అమ్మవారి ఆలయానికి వెళ్ళి శుభ్రం చేయడం, పల్లకీలు మోయడం లాంటివి - దాస్య దీక్ష.
అమ్మ ఎక్కడ ఏ రూపంలో ఉన్నా వందనం చేయడం - వందన దీక్ష. గ్రామ దేవతలను ఎప్పుడూ తక్కువగా చూడకూడదు, వాళ్ళు ఎప్పుడూ మనల్ని సాక్షి భూతంగా చూస్తూ, కాపాడుతూ ఉంటారు.
ఒక ప్రత్యేక సమయం (కొన్ని రోజుల) వరకు అమ్మ నామాలు, స్తోత్రాలు పారాయణ చేయడం - అర్చన దీక్ష.
ఆత్మ నివేదనం - కష్టం ఏదైనా వస్తే అప్పుడు వెంటనే తానే ఆ కష్టాన్ని తొలగిస్తుంది అమ్మ ఎప్పుడైతే వెంటనే మనం అమ్మని కాపాడమని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తామో అప్పుడు.
సంకీర్తనం - అమ్మ నామాలు, గీతాలు ~~[illegible]~~ పాడటం.
ధ్యాన దీక్ష - గురువుగారు అమ్మవారిని ధ్యానం చేసి తన ధ్యాన శక్తి ద్వారా ఆ శిష్యుడి కష్టం తొలగించవచ్చు. అలాగే కన్నతల్లి తన పిల్లలకోసం ధ్యానం చేసి అమ్మవారిని ఆ ఫలంగా కష్టాన్ని తొలగించమని అమ్మవారిని వేడుకొంటే, ఆ కష్టాన్ని అమ్మ తొలగిస్తుంది నాకు తెలిసి పిల్లలు కూడా

అమ్మవారిని ఆరాధించాలి.
ఈ విధంగా అమ్మవారిని ధ్యానం చేసే ఉపాసనను
అంటే ఇష్టాలని దీక్షితా అని అనవచ్చు. ఈ విధంగా
అమ్మను 9 రకాలుగా ఆరాధించవచ్చు అని చెప్పే నామం.

14th-Dec-2010 Tuesday

(697) దైత్య శమనీ.
దైత్యా - రాక్షసులని ; శమనీ - చంపివేసేది
(లేదా) రాక్షసుల జన సంఖ్యని తగ్గించేది అని అర్థం.
వ్యాసుడు ఈ నామం యొక్క అర్థాన్ని రాక్షస బుద్ధిని తగ్గించేది అని అర్థం.
దైత్యులు అంటే దితి యొక్క పిల్లలు.
మనుషుల్లో ఏవైతే రాక్షస బుద్ధులు వస్తాయో అవి తొలగిస్తుంది అమ్మ.

Imp:- మీ ఇంట్లో పిల్లలకి కానీ, భర్తకి కానీ, భార్యకి కానీ, ఎవరికో
కుటుంబ సభ్యుల్లో కానీ దైత్యలక్షణాలు ఉంటే దైత్య శమనీ
అనే నామాన్ని జపిస్తే ఆ లక్షణాలు పోవు కానీ ఉధృతం
తగ్గుతుంది. ఎందుకంటే ఆ రాక్షస నక్షత్ర శక్తి, దాని ప్రభావం
పోవు కానీ అమ్మ దయ వల్ల ఆ రాక్షస ఉధృతం
తగ్గుతుంది.

4 Days missed.

18th-Dec-2010 Saturday

(699) సర్వార్థ దాత్రీ.
సర్వ - అనేకమైన.
అర్థ - ప్రయోజనాలని
దాత్రీ - ఇచ్చేది.

అర్థ, అర్ధ వేర్వేరు.
అర్ధ - సగం.
అర్థ - ప్రయోజనం/

అమ్మ మనల్ని సూటిగా ఒక ప్రశ్న వేస్తుంది. ఎలాగైతే
పిల్లలకి అది ఇష్టం అని తెలిసినా మనం ఎంత పెట్టాలో
అంతే పెట్టి వేర్వేరు సాకులు చెప్పి వాడికి వికటించకుండా
ఎలా చూసుకుంటామో అలాగే అమ్మ మనకి సరిపడా

ప్రయోజనాల్ని ఇస్తూ కావాలసినవి చే చూసుకుంటూ
సమయానికి అవసరాలుగా చూస్తూ చేస్తుంది. మనకేమైనా
మానసిక ఆందోళనలు ఉంటే వెంటనే అమ్మని ప్రార్థిస్తే
వెంటనే అమ్మ తప్పక స్పందించి సాయం చేస్తుంది.
మనకి ఏది ఇవ్వాలో ఏది ఇవ్వకూడదో అమ్మకి తెలుసు
మనకి కావాలి అనుకున్నది దొరక్కపోయినా అది అమ్మ వల్లనే.
అది మనకి మంచిది కాదు అని ~~తెలుసుకుంటే~~ అమ్మకి
తెలిస్తే అది అమ్మ మనకి ఇవ్వదు. ఒక పురాణ ఉపన్యాసాల్లో
లోంచి తెలిసిన కథ ఇది, ఒకరోజు ఒక కోతుల మూక
చెట్ల మీద తిరుగుతూ ఒక బిల్వ వృక్షం వద్దకు చేరాయి.
ఒక కోతి ఆ బిల్వ వృక్షం ఎక్కి అటు, ఇటూ దూక సాగింది,
సరిగ్గా పదకొండు బిల్వ ఆకులు క్రింద నున్న శివలింగం మీద
పడ్డాయి. ఏమైన పండ్లు రాలాయేమో అని క్రిందకి దిగి
ఆ శివలింగం చుట్టూ మూడు మార్లు తిరిగి వెతికింది.
అవి ప్రదక్షిణలు అయ్యాయి. అది కార్తీకమాసం పైగా
ఏకాదశి రోజు కావడంతో అలా శివలింగానికి బిల్వ
ఆదళాలతో పూజ చేసి ప్రదక్షిణాలు చేసిన ఫలితం
లభించిన ఆ కోతిని చూసి అమ్మ ఆశీర్వదించింది.
అప్పటికి ఆ వానరంలో "వ" పోయి, నరుడు అయ్యింది.
అమ్మ ఆశీర్వదించేటప్పటికి దానికి సుందరమైన
రూపం వచ్చింది. ఇలా అమ్మ మనకి అవసరమైన
ప్రయోజనాలు మనం అడగకపోయినా ఇస్తుంది, కొన్ని
మనం అడిగినా ఇవ్వదు.

19th-Sunday.

20th-Dec-2010

Monday

(700) సాక్షిణీ.
అప్పుడు ఆలోచనల శక్తిని ఇస్తుంది అని అర్థం.
అమ్మను చూసి ముగ్ధులై ప్రపంచాన్ని మరచిపోయే మహర్షులు
నలుగురు. సనక, సనందనాది, సనత్కుమార, సనత్సుజాతులు. వీళ్ళే
జయవిజయులకు శాపాలు ఇచ్చారు.
మహర్షులు ఇచ్చే శాపాలు, వరాలుగా మారతాయి,
మహర్షులు ఇచ్చే వరాలు, శాపాలు అవుతాయి.

జయ విజయులు - కథ ; సావిత్రి - యముడు కథలోంచాలు ;
ఎటువంటి ఆలోచనలు ఇచ్చి కుటుంబాన్ని సుఖంగా చూడవచ్చని
అవన్నీకలిపి ఈ వాటిలో అర్థించాలి.
జయవిజయులు ఇద్దరూ నారాయణుడి ద్వారపాలకులుగా ఉండేవారు.
ఎంతోమంది ఋషులు, మహర్షులు వారి అనుమతిని పట్టి
వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటూ ఉండేవారు, అయితే
వాళ్ళని ఈ జయ విజయులు లోపలికి పంపుతూ ఉండేవారు.
ఒకరోజు జయ విజయులకు ఒక ఆలోచన వచ్చింది,
వాళ

4/1/11

దేశకాల అపరిచ్ఛిన్నా

ప్రదేశానికి కాలానికి నియమింపబడనిది

అన్నికాలాల్లోను ఉంటుంది అన్ని ప్రదేశాలలోను

ఉంటుంది. కొలవడానికి వీలు కానిది

కృతయుగంలో నరసింహస్వామి
త్రేతాయుగంలో రాముడు ద్వాపరంలో కృష్ణుడు

కలియుగంలో వేంకటేశ్వరుడు

అమ్మవారు అన్ని కాలాల్లో ఉంటాది.
ఆకాశంలో లలితా ప్రపంచము పంచభూతాలతో
ఏర్పడినది ఆఖ్యానం అంటే ప్రాణాలలో

కాశీ వెళ్ళాలంటే దారిలోనే అన్నం వండుకు తినేవారు

Tuesday - 21st Dec - Same name repetition

22nd Dec. 2010

ఎక్కడికి వెళ్ళినా రక్షిస్తుంది. Wednesday

మనం మన ~~[illegible]~~ పిల్లల్ని మాత్రమే రక్షిస్తాం

అమ్మ అనేకకోటి బ్రహ్మాండములలోని తన బిడ్డల్ని రక్షిస్తుంది.

కుడివైపు సూర్యుడు ఎడమవైపు చంద్రుడు బుగ్గలుగా ఉండి

జరిగిన విషయాలన్నీ అమ్మకు చెప్తారు.

అందరి తప్పులు, ఒప్పులు అన్నీ తెలుస్తాయి

~~అమ్మను~~ ఆ అమ్మ అవ్యాజ కరుణామూర్తి అంటే

చెప్పలేనంత కరుణ కలిగినది అని అర్థం.

అమ్మకి కోపం వచ్చిందంటే మనం చెప్పలేనంత

పాపం చేసినట్లు.

703వ నామం

Hungary

6/11 సర్వ[illegible]:- అన్ని ప్రాణుల్ని, అన్ని ప్రాంతాల్ని

ఉంచేది. గుర్తు మాంసాహారం

ఆకులు, కాయలు, కూరలు వంటివి భక్షించేవి ఇవి ప్రాణులు

కాని గుర్తు దుఃఖిస్తుంది ఇది ప్రాణి

మనుషుల లోని ప్రాణులను బలి కాకుండా ఉంచింది

[illegible]

[illegible] ఇది అమ్మ [illegible]

[illegible]

ఇది అమ్మ దయ [illegible]

[illegible]

కష్టాలకు కనపడాలి. అది కనపడితేనే వెళతాయి అమ్మవారు.
ఈ కళలను అమ్మ యొక్క రూపంగా ఆరాధించుచుండి

704 సర్వమోహినీ :- అందరినీ మోహపరిచేది.

సరస్వతీ :- అంటే ప్రవాహం
జ్ఞానాన్ని శాస్త్రం తెల్లదనంలో పోల్చింది.
ఇది ఒక చోట ఉండదు ఒకరి తరువాత
ఒకరికి ప్రవహిస్తూనే ఉంటుంది.
కుంద అంటే మల్లెపువ్వు. స్ఫటికం, చంద్రుడు
శుభ్రత్వంలో తెలుపురంగు కలిగినవి.
అలాంటిది సరస్వతీదేవి. శుభ్రమైన అంటే
తెల్లని వస్త్రాలలో కూడినది. సంప్రదాయమైన
వస్త్రాలలో కూడినది. పూర్వకాలం దేవతా స్త్రీలు

భూమిమీద దక్షిణాయం ప్రారంభమైనాక

నక్షత్రమండలంలో ఏర్పడిన నగలు మాఘ కల్పమైన

దక్షిణాయనంలో నగలను మాఘ కల్ప ఇందుకు పడవేసింది

వస్త్రములను బట్టి ~~[illegible]~~ పురుషుని మీదగాని

స్త్రీమీదగాని గౌరవభావం కలుగుతుంది.

శ్రీ లలితే దండము [illegible] చేతుల కలిగినది.

ఓంకార ధ్వని పుట్టుకొంటూనే ధ్వని ప్రత్యేకమైనది

(ఉచ్ఛ్వాస, నిశ్వాసల నుండి నారదుడు పుట్టాడు

కచ్ఛపి సరస్వతీదేవి వీణపేరు.

మహతి నారదుని వీణపేరు

సరస్వతి (జ్ఞాన స్వరూపిణి) వెలుగొందు జ్ఞానానందమయి

705 గుహాంబా :-

706 శాస్త్రమయీ :- అన్ని శాస్త్రాలు తానే అయినది

తన నుండి పుట్టినవి. సైంధవ ఘనం అంటే

ఘనం, ఉప్పు అని రెండు అర్థాలు. సందర్భాన్ని బట్టి
వాడాలి. శాస్త్రాలన్నీ సరస్వతి స్వరూపాలు.
శాస్త్రాలకు నిధి అమ్మ.

సర్వాంతర్యామినీ సతీ!-

బ్రహ్మ, శ్రీవిష్ణువు, శంకరుడు వీరు ముగ్గురు సరస్వతిని పూజిస్తారు సరస్వతి అంటే జ్ఞానాన్ని పెంపొందించే శక్తి అని అర్థం. ఎటువంటి సృష్టిని చేయాలని ఎరుకగా బ్రహ్మ.

శ్రీవిష్ణువు రాక్షసులు అడగబోయే వరాలు ఉండే తెలుసుకుంటాడు నిర్ణయ తెలివిగా వరాలుగా చెప్తుంది.

శంకరుడు భాషను ఇవ్వమని అందించబడిన సరస్వతిని అడిగాడు

14 ధ్వనులు అన్నీ వినిపించే 14 సూత్రాలు అయ్యాయి.

<u>గుహాంబా</u>:- గు అంటే అజ్ఞానం అంబా అంటే తొలగించునది ఒకటి రెండు గుహుడు అంటే కుమారస్వామి కుమారస్వామి తల్లి రెండవ అర్థం.

సనత్కుమారుల వారికి రెండవ జన్మ ఉందని తెలిసి శంకరుడు సనత్కుమారుల వారు తపస్సు చేసుకుంటుంటే పత్నిని నిలబెట్టారు. సనత్కుమారుడు తన కొడుకుగా నాకు పుత్రుడుగా పుట్టుమని అడిగాడు. ఆ విషయం పార్వతికి చెప్పాడు పెళ్ళి వరం ఇచ్చిన కుమారస్వామి ఆ తర్వాత కదా వీళ్ళు శ్రీకృష్ణుడి వరం మార్చుకు ఒకసారి తథాస్తు అంటే ఆ మాట మర్చిపోరాదు. అంటూ ఉండగానే శివుని రెండు కళ్ళ నుండి అగ్నికీలి ~~[illegible]~~ అది ఒక వీర్యంగా ఉంది.

శరవణం
అని తమిళం
చెప్పారు

ఆ సరస్సు ఆ పేరి తట్టులో పాక. ఇలా కనుక పెట్టింది దుంపులు శరవణభవుడు అయ్యాడు. అక్కడినుండి గంగ చేత తొరిగింది నీళ్ళ నుండి పెట్టబడిన కారణంగా

స్కందుడైనాడు అక్కడి నుండి పిల్లల మీద

వచ్చాడు. పిల్లనందు జారి పడి పుట్టాడు

కనుక శరవణ భవుడు అక్కడినుండి

కృత్తికలు ఆరుగురు తల్లులు పాలు కారించి

అతనికి ఇచ్చి పెట్టాయి ఇలా ఆరు

నక్షత్రాలు ఆరుగురు తల్లుల తెలిసిన

శక్తి ఇతని మీద పడింది కనుక

కార్తికేయుడు అయ్యాడు

24th jan-2010

Monday.

(714) 2nd భాగం: గురుమండల రూపిణీ

అర్థం:- గురువుల సమూహమే అనే రూపంగా కలిగినది అమ్మ

మనకి ఎవరైనా లలితా నామాలు గానీ, శ్రీ చక్రాన్ని గానీ ఇంకా అమ్మవారికి సంబంధించినవి చెప్పారు అంటే అది మనకి అమ్మే ఆ రకంగా, ఆ రూపంలో వచ్చి చెప్పినట్లు లేదా ఎవరైనా గురువుగారు చెప్పారు అంటే అప్పుడు ఆ అలా గురువులందరినీ సమూహంగా చేర్చితే ఆ మండల రూపం అమ్మదే. ఒకవేళ మనకి ఎవరూ గురువులు లేరు అని అనుకుంటే అప్పుడు మనకి అమ్మకి "అమ్మా! నాకు ఎవరూ గురువులు లేరు నీ గురించి తెలుసుకోవాలని ఉంది, నీ గురించి చెప్పే గురువుని ఒకరిని నాకు ప్రసాదించు" అని అమ్మని ప్రార్థిస్తే చిత్తశుద్ధిలో అప్పుడు అమ్మ తప్పక అనుగ్రహిస్తుంది.

25th-jan-2010

Tuesday.

(#15) కులోత్తీర్ణా. - కుల, ఉత్తీర్ణా.

కులము అంటే ఇంద్రియాల యొక్క సమూహము అని అర్థం.
ఇది వేదాంత శాస్త్ర ప్రకారం ఉన్న అర్థం.
5 కర్మేంద్రియాలు 5 జ్ఞానేంద్రియాలు, మనస్సు, బుద్ధి -
ఇవి మనకున్న సాధనాలు.
వీటన్నింటికి అధిపతి అమ్మ.
అమ్మ "నామ పారాయణ ప్రీతా". అమ్మ తన నామాన్ని పారాయణ
చేస్తే చాలు, నైవేద్యం ఉన్నా-లేకపోయినా, అగరవత్తులు
ఉన్నా-లేకపోయినా, పెసరపప్పు ఉన్నా-లేకపోయినా ఏమీ
పట్టించుకోదు.
ఉత్తీర్ణా అంటే పైకి వెళ్ళడం.
ఇంద్రియాల ద్వారా పైకి వెళ్తే శక్తి ఇవ్వగలిగినది ఈ అమ్మ,
అలా అనుగ్రహం ఇచ్చి దానిని సుష్మ కాబట్టి నన్ను దయ
ఉంచి అనుగ్రహించు అని ఈ నామం అర్థం.

① కమలాక్షుని అర్చించే [~~చేతులే~~ చేతులు, కన్నులే కన్నులు.]
→ కరములు కరములు.

* మనం ఎప్పుడూ పూలు, అక్షింతలు దేవుడికి వేసేటప్పుడు
మన చెయ్యి క్రింద ఉండాలి [మనం తీసుకునేటప్పుడు చెయ్యి ఎలా
ఆ భంగిమలో చెయ్యి పైన ఉంచి తీసుకోవాలి]

② శ్రీనాథుడిని వర్ణించు జిహ్వ జిహ్వ.
అలా వర్ణించేటప్పుడు బుద్ధి, నాలుక అంటే
రెండు ఇంద్రియాలు పని చేస్తున్నట్టు.

③ సురరక్షకుని చూచు చూపులు చూపులు
ఇందులో దేవతలను రక్షించడం మనకి కనిపిస్తుంది. అంటే
బుద్ధి, కన్నులు - రెండూ పని చేస్తున్నట్టు.

④ శేష సాయికి మొక్కు శిరము శిరము. (అలా తల వంచితే
ఇక్కడ ఆ 5 జ్ఞానేంద్రియాలు స్వామికి అర్పించడం చేస్తున్నట్టు)

⑤ భగవంతుని వలగొను (→ doubt) పదములు పదములు
ప్రదక్షిణలు చేసే పాదాలే పాదాలు అని అర్థం
పదములు అంటే రెండు అర్థాలు ఉన్నాయి
① కాళ్ళు ② మాటలు.

⑥ పరుశోత్తముని మేరు బుద్ధి బుద్ధి.
(పై పద్యం) ఇది బమ్మెర పోతన రాసినది.
దేవుడు పైనుంచి క్రిందకి దిగడం అవతారం.

ఉద్ధారం అంటే క్రిందినుంచి పైకి వెళ్ళడం.

ఇలా జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు వాడి మనం భగవంతుని సేవించాలి.
అలా సేవించాలి అంటే మనకి అంతటి శక్తికి, భక్తిని ఇవ్వమని అమ్మని ఈ నామంతో ప్రార్థించాలి.

26th-jan-2010. Wednesday.

(715) కులోత్తీర్ణా.

2nd భాగం:- కుల అంటే ఇంద్రియాల సమూహం అని చెప్పుకున్నాం.
ఇంకో అర్థానికి వస్తే ఒక వ్యక్తి యొక్క తండ్రి, తాత, ముత్తాత... ఇలా, ఈ వరుసని కులము అంటారు.
ఇలా ఆ కులమునకు ఉద్ధారకుడు కలిగించు మని అమ్మని ప్రార్థించటం ఈ నామం అర్థం.

మనం పూర్వ జన్మలో ఎవరికైతే ఋణ పడతామో వాళ్ళే మనకి ~~[illegible]~~ పిల్లలుగా జన్మిస్తారు.

[Imp] కులము అభివృద్ధి చెందాలంటే అమ్మని ఈ నామంతో అర్చించాలి.

→ కులాన్ని ఉద్ధరించే పుత్రుడినో / పుత్రికనో ఇస్తుంది అమ్మ అందుకే ఈ నామం వచ్చింది అమ్మకి.
లోకంలో ఎవరికైనా విద్యా బుద్ధులు రావట్లేదు అంటే వాళ్ళకి అమ్మ అనుగ్రహం కలగలేదు అని అర్థం.
అజ్ఞానాన్ని తొలగించు వెళ్ళమని పంపేది అమ్మ. మనకి తెలియనివి అన్నీ తెలీదు కానీ తెలుసుకోవాలి బాగా

ఆశ ఉంటే అది అమ్మకి చెప్పుకుంటే మనం నేర్చుకోవడానికి అమ్మ మనకో గురువుని కూడా పంపి నేర్చుకోమంటుంది.

27th - Missed.

28th-Jan-2010

Friday.

(717) మాయా.

ఇది రెండు అక్షరాలు కలిగిన పదం.
సంస్కృతంలో కొన్ని పదాలకి అర్థం తెలియాలంటే మనం ఆ ఆ అక్షరాలని విడగొడితే మనకి అర్థం తెలుస్తుంది. ఇది కొన్ని పదాలకే మాత్రమే వర్తిస్తుంది.
ఏదైతే లేదో, అది ఉన్నట్టుగా కనిపిస్తే - మాయ.
ఉదాహరణకు మనం చీకట్లో నడుస్తూ తాడు మీద కాలేస్తే, అది కదిలితే మనం చీకట్లో ఖచ్చితంగా దాన్ని పాము అనుకుంటాం; కానీ లోగా వెలుగు వస్తే అప్పుడు మనకు అది తాడు అని తెలుస్తుంది. ఏ రకంగా అయితే మనం తాడును పామని భ్రమపడతామో అదే మాయ.
మనం అమ్మని పటాలరూపంలో పెట్టుకుని పూజిస్తూ, అమ్మ అలా అక్కడ కూర్చుని ఉంది అనుకుంటాం. కానీ, అమ్మ మనలోనే ఉంటుంది. మనకున్న 7 చక్రాలలో అంటే మన శరీరంలో ఉన్న చక్రాలు (ఆజ్ఞా చక్రం, విశుద్ధి చక్రం) అలా అన్ని చక్రాలలోనూ ఉంటుంది. అలా మనలో ఉంటూ లేనట్టుగా కనిపిస్తుంది ఎదుటి వాళ్ళలో కనిపిస్తూ ఉన్నట్టుగా ఉంటుంది అమ్మ.
కాబట్టి అమ్మను ఈ నామంతో కొలుస్తాం.

31st jan-2010 Monday

(719) మహీ.

మహీ అంటే ఎక్కువగా (చాలా) వ్యాపించబడినది అని అర్థం.
మహత్ అనే పదానికి స్త్రీలింగ పదం మహీ.
మహత్ - గొప్పది
మహీ - గొప్పదనం కలిగినది.
కనిపించే భూమి కనిపించని ఆకాశం కన్నా గొప్పది. భూమి అంటే పృథ్వీ. పృథ్వీని మహీ అని కూడా అంటారు.
గొప్పతనాన్ని రెండు రకాలుగా చెప్పవచ్చు.
① బాగా విస్తరించి ఉండటం వల్ల గొప్పది.
② ఏమి చేసినా సహించగలిగే సహనం అనే గొప్ప గుణం వల్ల కూడా గొప్పది అని అంటాం.
ఈ రెండిటిలో రెండవ గుణమే ప్రధానమైనది, అదే గొప్పతనానికి నిర్వచనంగా చెప్పుకుంటాం (భూమికి సంబంధించి).

1st feb-2010 Tuesday

(720) గణాంబా.

గణాలకి అంబా.
దేవతలకి సంబంధించిన గణం.
శంకరుడికి సంబంధించిన వారందరూ కైలాసంలో ఒక గణంలాగా ఏర్పడి ఉంటారు.
వాళ్ళు విభూతి అవి అన్నీ పెట్టుకుని, మేము శివ గణానికి చెందినవారం, మేము ప్రమథ గణాలము అని తెలియచేస్తూ ఉంటారు. అలాంటి గణాలన్నింటికీ అమ్మే గణాంబ.
దేవతలు కాకుండా ~~దేవతా~~ దేవయోని విశేషాలు అని కొందరు ఉంటారు. దేవయోని విశేషాలు అంటే దేవతల స్థాయికి రాకుండా ఆ స్థాయికి రావడానికి తపస్సులో ఉండేవారు దేవయోని విశేషాలు.
పిశాచాలకి కూడా అమ్మే దేవత.
పిశాచాలు కూడా దేవయోని విశేషాలలోకి వస్తారు.
పిశాచాలు శ్మశానంలో తిరిగే స్వభావం కలవారు.
అక్కడే రుద్రుడు కూడా ఉంటాడు. కాబట్టి వాళ్ళకి కూడా అమ్మే అంబ.

పిశాచాలు ఎవరినైనా పట్టి పీడిస్తున్నారు అంటే వాళ్ళు చాలా పాపాలు చేసినవారు అని అర్థం. చనిపోయిన వాళ్ళకి 10వ రోజున ధర్మ ఉదకాలు (ధర్మోదకాలు) అని చేస్తారు. అవి అద్భుతమైన మంత్రాలు. చాలా నిష్ఠగా జాగ్రత్తగా చేయాలి. ఆరోజే ఆసందహోమం కూడా చేస్తారు. ఎంత ఎక్కువ మంది ఆ రోజు ధర్మోదకాలు విడిస్తే ఆ చనిపోయిన వాళ్ళ ఆత్మకు అంత క్షుత్ బాధ (ఆకలి బాధ) లేకుండా ఉంటుంది.

Imp: ఎవరైనా వ్యక్తికి తెలియనిగాలి ఏదైనా శరీరం మీదకి వచ్చి బాధపెడుతూ ఉంటే "గంగాంబా" అనే నామాన్ని చదువుకుంటూ అనుష్ఠానిక చేసుకుంటూ ఉంటే, అవి ఏవీ బాధించకుండా ఉంటాయి.

2nd Feb-2010 Wednesday

(472) గరుడపురాణం చాగంటి గారి ప్రసంగం

Note:- ఎప్పుడూ కూడా పాపం చేయాలి అనే ఆలోచన కూడా రాకూడదు. మన పాపం, మనం చేసుకున్న పుణ్యం రెండూ కూడా వేర్వేరుగా జమలో వేస్తాడు. మనం పుణ్యం చేసుకున్నదంతా మనకి అండగా వస్తూ ఉంటుంది కాకపోతే అది అలా ఖర్చు అయిపోతూ ఉంటుంది. మనకి రక్షణ ఇచ్చేకొద్దీ అది ఖర్చు అయిపోతుంది. పుణ్యం ఖర్చు అయిపోగానే పాపం విజృంభిస్తుంది. మన పాపం మనల్ని పీడించటం మొదలు పెడుతుంది అప్పటి నుంచీ మనల్ని మన పుణ్యం కాపాడదు అంటే పాపం వల్ల మనం పీడింపబడేటప్పుడు పుణ్యం పాపానికి అడ్డురాదు. ఇంక అప్పుడు మనం ఏమీ చేయలేం, అనుభ-వించటం తప్ప. అందుకే పాపం కాని, పాపపు ఆలోచనలు కాని రానివ్వకూడదు. పాపపు ఫలితం చాలా దారుణంగా ఉంటుంది. దాన్ని ఎవ్వరూ తప్పుకోలేరు. ఆ పాపపు

కర్మ నుంచి తప్పించుకోవాలి అంటే రెండు మార్గాలు ఉన్నాయి.

① ప్రభువు శిక్షించాలి.

② శాస్త్రంలో మనం చేసిన పాపానికి ఏ శిక్ష లేక ఏ పని ఉందో చూసి దాన్ని మనం చేసుకోవాలి ప్రాయశ్చిత్తంలాగా.

ఈశ్వర శాసనాన్ని ఎవరూ అతిక్రమించలేరు. మనం మన ఇంట్లో చేసే పూజ LKG లాగ సమానం. మహా అయితే ఒక 10 నిమిషాలు మనస్సుని నిలుపగలుగుతాం. అసలు చెప్పాలంటే జీవితం అంతా ఈశ్వర ప్రసాదంగా భావిస్తే అది మనం చేసే పూజ కన్నా ఎక్కువ.

ఒకసారి శివుడు బ్రహ్మగారి తలను తీసేసాడు. అసలు బ్రహ్మగారికి ఐదు తలకాయలు కాకపోతే బ్రహ్మగారు శివుడిని ఏదో అన్నారు అని శివుడికి కోపం వచ్చి ఒక ~~తల~~ తలని తీసేసారు. అయితే బ్రహ్మ హత్యా పాపం పరిగణించిన శివుడు, దాని ఫలితంగా ఒక పుర్రె పట్టుకుని, భిక్షాటన చేయాలి, ఆ పుర్రెలో పడ్డ అన్నమే తినాలి మరియు ఖట్వాంగం (అంటే మంచం కోడు) పట్టుకోవాలి మరియు పన్నెండు సంవత్సరాలు ~~మంచంమీద~~ కూర్చోకుండా, పడుకోకుండా ఉండాలి. కాబట్టి పాపం చేయకూడదు. అందుకే తొందరపడి మాట జారకూడదు, పాపం చేయకూడదు.

తాంబూలం:

→ మనం ఎవరికైనా తాంబూలం ఇవ్వాలంటే

★ ముత్తైదువకు :- నాగవల్లి దళం → 4 తమలపాకులు

వక్కలు → 2.

{ఆ ముత్తైదువుని అమ్మవారుగా భావించాలి}

గాజులు → ఎరుపు, పసుపు, ఆకుపచ్చ. (3 రంగుల్లో ఏవైనా పెట్టొచ్చు)

పచ్చ కర్పూరం → కొంచెం, సున్నం.

పసుపు, కుంకుమ, గంధం.

(dress పెట్టకూడదు) చీర మాత్రమే పెట్టాలి.

☆ అన్నం తినేటప్పుడు లేక దేవతలని పూజించేటప్పుడు కనీసం [illegible] కండువా అయినా ఒంటి మీద ఉండాలి.
ఒంటి మీద బట్ట లేకుండా దేవతలని పూజించటం లేక భోజనం కాని చేయకూడదు. అలా చేసే వచ్చే జన్మలో దరిద్రులై పుడతారు అంటే అడుక్కు తినే వాళ్ళ లాగా పుడతారు.

2nd-feb-2010 Wednesday

(721) గుహ్యకారాధ్యా
గుహ్యక, ఆరాధ్యా

Meaning(1)
గుహ్యకులు అనే పేరు గల జాతి చేత ఆరాధింపబడేది అని అర్థం.
గుహ్యము అంటే రహస్య ప్రదేశం అని అర్థం. (అంటే మర్మప్రదేశం కాదు)

మన శరీరంలో గుహ్యప్రదేశం ఏంటి అంటే అది నోరు— ఎందుకంటే పెదాలు, పళ్ళు, రెండూ మూసుకుంటే ఇంక లోపలి ప్రదేశం చాలా రహస్యంగా ఉంటుంది కాబట్టి. ఎవరైనా మంత్ర ఉపదేశం చేస్తే దాన్ని నోట్లోనే ఎవరికి వినపడకుండా ఒక మనిషి మననం చేస్తూ ఉంటారు. అలా లోపల లోపలే మననం చేస్తూ ఉండే దాన్ని మంత్రం అంటారు. మంత్రాన్ని పైకి చదవడం దోషం.

Imp:- మంత్రాలు లోపలే చదవాలి.
మంత్రాలను మననం చేసే పద్ధతులు మూడు.
① అనాహత స్థానంలో మననం - అంటే మనస్సులో.
② కంఠం నుంచి పెదాల వరకు ఉండే భాగం - ([illegible])
③ పెదాల ద్వారా పలకడం. అయితే అది ఎవరికి వినపడకుండా ఎదుటి వ్యక్తి ఆ మంత్రం కనిపెట్టకుండా ఉండాలి.

Meaning(2)
కంఠానికి పై భాగం, ఆజ్ఞాచక్రం క్రింది భాగం, పెదాల- దంతాల లోపలి భాగం ఏదో అదే గుహ్య భాగం. ఇలా అమ్మను రహస్యంగా ఆరాధించాలి అని మనకు తెలియచెప్పే నామం కూడా ఇది.

3rd-feb-2010

Thursday.

(722) కోమలాంగి - కోమల, అంగి.

మృదువైన శరీర అవయవములు కలిగినది అని అర్థం.

మరాళీ మందగమనా మహాలావణ్యశేవధిః

ఇంత అందంగా ఉన్న అమ్మని ఒకసారి లేచి నుంచుంటేనే బాపుండు అని అనుకున్నారు ఒకసారి వ్యాసుడు. అలా అనుకుని అమ్మ శరీర సౌందర్యాన్ని ఒక్కసారిగా ఒక్కవాక్యంలో ఇలా పొగిడారు వ్యాసుడు.

ప్రాచీనులు గాని, మహర్షులు గాని ఎవరూ కూడా బాహ్య అర్థానికి గాని లౌకిక అర్థానికి కాని అసలు విలువ ఇవ్వరు.

అమ్మ శరీరం రెండు రకాలు: ① బాహ్య శరీరం.
② మంత్ర శరీరం

ఈ మంత్ర స్వరూపం ఏదైతే ఉందో దాన్ని కోమలాంగి అంటున్నారు

అమ్మవారికి అంగములు ఎవరూ అంటే సర్వ దేవతలు.

వేదమాత అయిన గాయత్రీదేవి - లలితాదేవి స్వరూపమే

4th-feb-2010

Friday.

(723) గురుప్రియా.

గురుగారికి ఇష్టురాలైనది అని పైపదానికి అర్థం అని అనుకుంటాం.

గురుః అంటే తండ్రి అని అర్థం.

అంటే తండ్రికి ఎంతో ఇష్టమైనది అని అర్థం.

అమ్మవారు హిమవంతుడికి జన్మించింది, అందుకే ఆవిడకి హైమవతి అని పేరు వచ్చింది.

శంకరుడి గురించి హైమావతిని అడగడానికి వచ్చినప్పుడు నారదాది మునులు అందరూ, హైమావతి ఒక పుష్పం చేతులారా రేకులు లెక్కపెడుతూ ఉన్నట్టు శంకరుడి గురించి వేసింది. అలా వాళ్ళు సంబంధం గురించి రాగానే ఆమె తండ్రి ఏ వంక పెట్టకుండా ఒప్పుకున్నారు, అందుకు ఆమె తండ్రి అంటే ఆమెకు చాలా ఇష్టం.

హిమవంతుడు హైమావతి దగ్గరకు వచ్చి శంకరుడిని పెళ్ళి చేసుకుంటావా అని అడగగానే సరే అని ఒప్పుకుంది, ఆమె మాటను గౌరవించి వెంటనే సరే అని అనింది అని. తండ్రికి కూడా కూతురంటే చాలా ఇష్టం. శంకరుడు ఆమెను పెళ్ళి చేసుకోను అని

అన్నాడని వెంటనే తను తపస్సు చేయడానికి నిర్ణయించుకుంది
హైమావతి. వెంటనే తండ్రి ఉమా అని అన్నాడు.
"ఉమా" లో "ఉ" అంటే తపస్సు "మా" అంటే వద్దు అని అర్థం.
ఆ తపస్సులో ఉన్న ఆ వాతావరణానికి తట్టుకోలేవు, ఇంతా
గారాబంగా పెంచుకున్న నిన్ను అంత కష్టం అనుభవిస్తూ
నేను చూడలేను అని అన్నాడు.
"గురు" అనే మాట శంకరుడికి కూడా సంబంధించినది.
గురుప్రియా అంటే శంకరుడికి అత్యంత ప్రియమైనది అని
అర్థం. శంకరుడికి అత్యంత ప్రియమైనది అమ్మవారు (పార్వతీ
దేవి). అమ్మవారి చిరుమందహాసం అంటే ~~అమ్మవారి~~
శివుడికి చాలా ఇష్టం. అందుకే తను భస్మం చేసిన
మన్మథుడిని అమ్మవారు బ్రతికించినా, శివుడు ఏమీ అనలేదు.
ఈ నామానికి ఉన్న రెండు అర్థాలు ఇవి.

5th feb-2010.

Saturday

స్వతంత్రా.

(#24) తన యందే సంతోషం ఆలోచన కలిగి ఉండటం స్వతంత్ర.
అంటే తనే ఏ విషయాన్నైనా నిర్ణయించుకుంటుంది అని అర్థం.
ఈ బిరుదు అమ్మవారికి దేవతలే ఇచ్చారు. చాలా గొప్పనామం ఇది.
ఈ నామాన్ని గురించి సంఘటన చెప్పాలంటే పాల సముద్రం
చిలికేటప్పుడు అమృతం కన్నా ముందు హాలాహలం వచ్చింది.
ఆ విషపు అగ్నిని అమ్మవారు శంకరుడిని స్వీకరించమని
కోరింది. అమ్మవారు తన యందు తనే ఆలోచించుకుని,
స్వయంగా తనే నిర్ణయించుకుని శంకరుడిని పిలిచింది.
ప్రజా అంటే సంతానం అని అర్థం. ఈ లోకం అంతా
అమ్మవారి సంతానం. సంతానానికి ఏదైనా ఆపద వచ్చినప్పుడు
ముందు తల్లి సూచిస్తుంది, తండ్రి రక్షిస్తాడు. అలాగే
ప్రజల్ని కాపాడటానికి అమ్మవారు, శివుడిని హాలాహలాన్ని
స్వీకరించమని సూచించింది. అలా శివుడు హాలాహలాన్ని
స్వీకరించగానే ఆయన కడుపులో ఉన్న లోకాలన్నీ
నాశనం కాకుండా ఆయన కంఠాన్ని గట్టిగా పట్టుకుంది
అమ్మ. అలా అక్కడ నిలిపేట్టుగా ఆ హాలాహలం అక్కడే
నిలబడిపోయింది. అలా అన్ని ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటుంది
అమ్మ అని అర్థం.

7th-feb-2011

Monday

(725) సర్వతంత్రేశీ. — Missed.

8th-feb-2011

(726) దక్షిణామూర్తి రూపిణీ. Tuesday

రూపిణీ అంటే ఆ రూపం తనదిగా కలిగినది అని.
దక్షిణామూర్తిగా, శివుని రూపం తనదిగా కలిగినది అమ్మ అని ఈ నామం అర్థం.
దక్షిణామూర్తి అంటే శివుడు.
శివుడు, శుద్ధ స్ఫటిక సంకాశంగా ఉంటాడు. అంటే స్ఫటికం ఎలాంటి మాలిన్యం లేకుండా, లోగా అటువైపు, ఇటువైపు ఉన్నవి ఆ స్ఫటికంలో కనిపిస్తూ ఉంటాయి.
అలాగే దక్షిణామూర్తి మాలిన్యం లేకుండా, శుద్ధ స్ఫటికం లాగా మెరుస్తూ ఉంటాడు.
శశి కందర విభూషితం - చంద్రుడు ఒక రేఖ (నెలవంక) లాగా శివుని తల మీద ఉంటుంది.
వ్యాఘ్రం అంటే వ్యా ఆఘ్రం.
వ్యా - విశేషమైన / విశేషంగా
ఆఘ్రం - [illegible] వాసనను పసికడుతుంది.
వ్యాఘ్ర చర్మం ధరం శాంతం - వ్యాఘ్రం యొక్క చర్మాన్ని ధరిస్తాడు.
శాంతం - చాలా శాంతంగా ఉంటాడు శివుడు, చాలా అందంగా కూడా ఉంటాడు.
ముఖ పంకేరుహ ఉల్లాసం - ముఖం పద్మంలాగా ఉండి, ఉండి సన్నని చిరునవ్వుతో ఉంటాడు.
అలాంటి దక్షిణామూర్తి రూపం తనదిగా కలిగినది అమ్మ.

9th-feb-2011

(727) సనకాది సమారాధ్యా. Wednesday

ఆరాధ్యా - ఎప్పుడూ ఆరాధించబడేది అని.
సమారాధ్యా - విశేషంగా ఆరాధించబడేది అని.
సనక, ఆది సమారాధ్యా } → సనకుడు మొదలైనవారిచేత విశేషంగా ఆరాధించబడేది అని అర్థం.

సనకాది మహర్షుల చేత కూడా ఆరాధింపబడేది అమ్మ.
సనకసనందులు చాలా గొప్పవారు. బ్రహ్మ మానస పుత్రులు.
వారి వల్ల జయ,విజయులకు మోక్ష మార్గం దొరికింది. జయ,విజయు
ఇద్దరూ శ్రీహరి ద్వారపాలకులు. ఒక రోజు వాళ్ళు సనక,
సనందనాదులను అడ్డగించి వాళ్ళకి మోక్షం ఎప్పుడు అన్నది
అడిగారు, అప్పుడు వాళ్ళు "అనుకూలంగా అయితే తెలీదు
కాని ప్రతికూలంగా అయితే మూడు జన్మల తర్వాత" అని
చెప్పారు. అలా ఇంకో రోజు మళ్ళీ వాళ్ళని అడ్డగించి
శ్రీహరి వద్దకు వెళ్ళనివ్వము అని పొగరుగా అంటే
అప్పుడు ఆ మహర్షులు వాళ్ళ తపశ్శక్తిలో కొంత శక్తి
మాత్రమే వినియోగించి వాళ్ళకి శాపం ఇచ్చారు.
గొప్పవాళ్ళు ఇచ్చే శాపం కూడా వరమే. వాళ్ళ శాపం
వల్ల వాళ్ళిద్దరూ రావణ కుంభకర్ణులు లాగా,
శిశుపాల సోదరుల లాగా, హిరణ్యాక్షకశ్యపులు లాగా జన్మించి
మోక్షం పొందారు. అలాంటి మహర్షుల చేత కూడా
ఆరాధింపబడే గొప్పది అమ్మ.
(728th) - శివజ్ఞాన ప్రదాయినీ - Missed.

11th/Feb/2011

~~Thursday~~ friday

(729) చిత్కళా - జ్ఞానంలో ప్రకాశించేది

చిత్ - జ్ఞానం.
కళా - ప్రకాశించేది.
చిదగ్ని అంటే చిత్ అగ్ని.
చిత్ - జ్ఞానం
చిదగ్ని - జ్ఞానంలో ప్రకాశించే అగ్ని అని అర్థం.

Imp: ఎప్పుడైనా సరే మనకి ఏదైనా ప్రశ్నావళి లాం...
ఉంటే మనకి Tensionగా ఉంటే మనకి తెలి...
ప్రశ్నని అడగకూడదని అమ్మని ఈ నామం...
జ్ఞానం ప్రవాహం రూపంలో అయినా లేకపోతే అ...

అయినా ఉంటుంది. మనకి వచ్చే ఆలోచనలు కూడా అమ్మ ఇచ్చేవే. మనం ఏం చేసినా అమ్మ దయ వల్లే. మనం ఏం పని చేయాలన్నా ముందు అమ్మని ప్రార్థించాలి అప్పుడు ఏ బాధా రాకుండా అమ్మ చూసుకుంటుంది.

Imp: మనం అమ్మవారి నామాలను నిత్యం పఠిస్తూ ఉంటే ఆవిడ మన జ్ఞానాన్ని పెంచి, మనం ఎటువంటి తప్పు లేక పొరపాటు చేయకుండా చూసుకుంటుంది.

12th Feb 2011 Saturday.

(730) ఆనందకలికా

కలిక - మొగ్గ అని అర్థం.

ఆనందం అనే పుష్పాన్ని మొగ్గగా ధరించినది అని అర్థం.

ఆనందం ఎప్పుడూ జ్ఞాన రూపంలో ఉంటుంది.

ఆనంద స్వరూపానికి చక్కని ఉదాహరణ - చిన్నపిల్లలు.

వాళ్ళు పుట్టాక కొన్ని రోజుల వరకు వాళ్ళకి వాళ్ళే చేతులూ, కాళ్ళూ ఆడించుకుంటూ నవ్వుకుంటూ ఆనందంగా ఉంటారు. జ్ఞానంలో ఉన్నవారు లేదా చక్కని జ్ఞానం ఉన్నవారు ఎప్పుడూ దుఃఖంలో ఉండరు.

మన శరీరంలో మొగ్గ ఆకారంలో పరమేశ్వరుడు ఉంటారు ఎక్కడ?

మన గొంతులో రెండు ఎముకల మధ్యన ఒక గొయ్యి ఉంటుంది. అక్కడ బొటన వేలు ఉంచి అక్కడ నుంచి చూపుడు వేలు ఎంతవరకు సాగుతుందో అక్కడ వరకు లాగి చూడాలి. అది చూపించే ప్రదేశం మీద ఒక గుర్తు పెట్టుకోవచ్చు. మళ్ళీ నాభి(బొడ్డు) మీద బొటన వేలు పెట్టి చూపుడు వేలు ముందుకి సాగించి అది ఆగిన చోట ఒక గుర్తు పెట్టుకుంటే ఈ రెండు గుర్తుల మధ్యన ఉన్న ప్రదేశంలో పరమేశ్వరుడు మొగ్గ రూపంలో ఉంటారు.

Imp: అమ్మ నామపారాయణ ~~[illegible]~~ ప్రీతా.

ఈ నామాల పారాయణ చేస్తే అమ్మ అప్పుడే ఆనందిస్తుంది. అమ్మవారిని మొగ్గ రూపంలో తలుస్తూ మనల్ని అనుగ్రహించమని ఈ నామంతో ప్రార్థించాలి.

14th feb 2011 (valentines day).

Monday.

(731) ప్రేమరూపా. - ప్రేమనే తన రూపంగా కలిగినది.
అమ్మవారు ప్రేయాన్ని ఇక కలిగించే ప్రేమరూపం కలిగినది.
ప్రేయానికి, హితానికి చాలా తేడా ఉంది.
ప్రేయం అంటే ప్రస్తుత కాలంలో కష్టాన్ని కలిగించినా తరువాతి కాలంలో సుఖాన్ని కలిగిస్తుంది.
హితం అంటే ప్రస్తుత కాలంలో సుఖాన్ని ఇచ్చినా తరువాతి కాలంలో చాలా కష్టాన్ని ఇస్తుంది.
శిక్ష అనేది ప్రేమలో ఒక భాగం.
మనం ఈ కాలంలో సత్యనారాయణస్వామి కథ ఐదు అధ్యాయాలతో వింటున్నాం కానీ అది 8 కథలు తొమ్మిది అధ్యాయాలు. అందులో అబద్ధం చెప్పినందుకు పరమేశ్వరుడు శిక్షిస్తాడు కానీ మళ్ళీ అనుగ్రహిస్తాడు. అలాగే శిక్షించినా మళ్ళీ అనుగ్రహించటమే ప్రేమ.

15th-feb-2011

Tuesday.

(732) ప్రియంకరీ.
ప్రియం → అంటే భక్తులకి ప్రియమైన దాన్ని
కరీ → అంటే చేసేది.
ప్రియం వేరే హితం వేరే.
మనకి ఏది మంచిదో అది ప్రియం; అమ్మ ప్రియంకరీ - అంటే మనకి ఏది మంచిదో అది చేస్తుంది అమ్మ.
అమ్మ చేతిలో వధింపబడి మోక్షాన్ని పొందాలన్నా లేక అమ్మని ప్రసన్నం చేసుకోవాలన్నా, ఏదైనా సరే అమ్మ అనుగ్రహం వల్లే జరుగుతుంది. అమ్మ ఏం చేసినా మన మంచికే చేస్తుంది.

16th-feb-2011.

Wednesday.

(733) నామపారాయణ ప్రీతా.
అమ్మవారికి ఏవైతే నామాలు ఉన్నాయో వాటిని పారాయణ చేస్తే అమ్మ చాలా సంతోషిస్తుంది అని అర్థం.
→పరాయణం అంటే ఇవతలి ఒడ్డునుంచి అవతలి ఒడ్డుకు (కష్టాల నుంచి సుఖాలకు) చేర్చడం పరాయణం. అలా పరాయణం చేసేది చెందటమే పారాయణం.
మనం బంగారు పూలు వాడామా లేక వెండిపూలు వాడామా, ఇవన్నీ అమ్మ పట్టించుకోదు ఇవన్నీ ఆడంబరాలు, తన నామాలను భక్తితో పారాయణ చేస్తే అత్యంతగా ఆనందపడుతుంది అమ్మ.

17th feb-2011

Thursday

(734) నందివిద్యా.
నంది అనే పేరు కలిగిన విద్య.
నంది, ఈశ్వరుడు - నందికేశ్వరుడు.
శివుడు, అర్జునుడితో మల్లయుద్ధం చేసి, అర్జునుడి యుద్ధాన్ని చూసి సంతోషించి, అతనికి పాశుపతాస్త్రం ఇచ్చారు. పశుపతి యొక్క శక్తి మొత్తాన్ని నింపి ఇచ్చిన అస్త్ర అస్త్రం అది. పశుపతి అంటే శివుడు. శివుడి శక్తిని అస్త్ర రూపంలో చెప్పాలంటే పాశుపతాస్త్రం అని చెప్పొచ్చు.
శంకరుడు, అమ్మవారు ఇద్దరూ కలిసి ఎక్కడికైనా వెళ్ళాలంటే నంది పైన కూర్చొని వెళతారు. అంటే ఇద్దరి శక్తి కలిసి నంది పయనిస్తుంది. (నందికేశ్వరుడు) అంటే నంది పై ఇద్దరి శక్తి పయనిస్తున్నప్పుడు ఏదైన ఒక మంత్రంతో వారిని ఆరాధిస్తే అప్పుడు ఇద్దరినీ కలిపి ఆరాధించినట్లు అవుతుంది. నందివిద్యా అనే మంత్రాన్ని అలా నందికేశ్వరుడు ఆరాధించాడు. అలాగే అగస్త్యుడు మొదలగు మహర్షులు చాలా మంది ఇలాంటి మంత్రాలను అధిష్ఠానం చేసి ఆరాధించేవారు. అలాంటి నందివిద్యా అనే మంత్రానికి అధిష్ఠాన దేవత అమ్మవారు అని తెలుసుకొని అమ్మకు సభక్తిగా నమస్కరించే నామం ఇది.

18th feb-2011

Friday

(735) నటేశ్వరీ. నటుడు, ఈశ్వరీ.

నటః అంటే తాను అవుతూ అలా కనబడకపోవడం. లోకంలో మహానటుడు శివుడు. అలాంటి శివుడి మీద కూడా పెత్తనం చెలాయించగలిగే హక్కు అమ్మకు ఉంది. శివుడిది, అమ్మవారిది చాలా అన్యోన్యమైన దాంపత్యం. శివుడు ఏం చేయాలన్నా ఒక్కసారి అమ్మవారి వంక చూస్తారు. అమ్మ చిన్న చిరునవ్వు నవ్వి, కంటిని చెయ్యి అన్నట్లు పైకి ఎగరేస్తుంది. అమ్మ చాలా చిరునవ్వు నవ్వగానే శంకరుడు ఎంతో సంతోషిస్తారు. శంకరుడి నాట్యం చూడటానికి దేవతలందరూ వచ్చేవారు. అలా అందరూ వచ్చాక శంకరుడు అమ్మ వైపు చూసి, అమ్మ చెయ్యెత్తినపుడే

సైగ చెయ్యగానే చాలా ఆనందంగా నాట్యం చేస్తారు.
మనం కూడా మన పిల్లలకి ప్రాచీన నాట్యం, గానం నేర్పిస్తే
అమ్మ, మన పిల్లలు నాట్యం చేస్తుంటే శంకరుడు అయ్యో
నేను చేసినట్టే ఈ పిల్లలు చేస్తున్నారే అని ఆనందిస్తాడు,
అలాగే అమ్మ కూడా చూసి ఆనందించి ఇద్దరూ కలిసి
మన పిల్లలకు, నేర్పిన ఆ గురువుకి, ఇద్దరికీ ఆశీర్వాదం
ఇస్తారు. అలా ఇస్తే ఎంతటి అదృష్టమో. ఇవన్నీ చెప్పి,
ప్రాచీన నాట్యం, ప్రాచీన గానం యొక్క విశిష్టతను
చెప్పే నామం ఇది.

(736) 19th-feb-2011 → Saturday → Missed.
20th - Sunday → Holiday.

21st-feb-2011 Monday.

(737) ముక్తిదా.
ముక్తి - మోక్షాన్ని; మోక్షాన్ని ఇచ్చేది ఎవరో ఆవిడే అమ్మ అని అర్థం.
(నైమిశారణ్యం పేరు ప్రదేశం.) నైమిశము అంటే చక్రం చుట్టల్ని కోల్పోవడం.
పూర్వపు ఋషులు మనుషులకు జనన-మరణ-సంసార చక్రం
ఎక్కడ, ఏ ప్రదేశంలో జరుగుతోంది అని చూసి, దానికి నైమిశారణ్యం
అని పేరు పెట్టారు.
అలా చక్రం చుట్టల్ని కోల్పోవడం అంటే చక్రం తిరుగుతూ ఎక్కడైనా
విరిగితే దాన్ని మళ్ళీ గుండ్రంగా తయారుచేయలేం. పైగా ఇంక
అది గుండ్రంగా తిరగదు. అలా గుండ్రంగా తిరగడం మానేస్తే
ఇంక మళ్ళీ జననం - మరణం మళ్ళీ జన్మ, ఇవన్నీ ఉండవు.
కాబట్టి చక్రం చుట్టల్ని కోల్పోవడం అంటే ఇంక జన్మ లేకుండా
చెయ్యడం, అంటే మోక్షాన్ని ~~[illegible]~~ పొందటం.
మనకి లలితాదేవిని పూజించాలి, శ్రీవిద్యా అభ్యసించాలి అని
ఎవరికైతే కోరిక పుడుతుందో, అమ్మ ఎవరిలో ఈ కోరిక
పుట్టిస్తుందో వారికి ఆ జన్మలోనే మోక్షం లభించేలాగా చేస్తుంది
అమ్మ అని అర్థం. మనదగ్గర భక్తి అనే ద్రవ్యం పుష్కలంగా ఉంటే
అమ్మ తప్పక మనకి లభించేలా చేస్తుంది అని ఈ నామం అర్థం.

(Shiva's B'day)
22nd-feb-2011

Tuesday

(738) ముక్తిరూపిణీ!

ముక్తినే అంటే తన నే మోక్షాన్ని తన రూపంగా కలిగినది అని అర్థం. ధర్మాన్ని, అర్థాన్ని, కామాన్ని - మూడింటిని మనం మన స్థాయిని బట్టి సమపాళ్ళలో పాటించాలి.

ధర్మాన్ని ఖచ్చితంగా పాటించినవారు రాముడు. అలాగ మనం కూడా అన్నీ ఖచ్చితంగా పాటించాలి. అలా పాటించాక మనకి శరీరం మీద ప్రేమ పోతుంది. ఆత్మ మాత్రమే నేను, అనే జ్ఞానం కలుగుతుంది. అలా ఆత్మ మాత్రమే నేను, ఈ శరీరం నాది కాదు అని తెలుస్తుంది. ఆ తరువాత మనం మోక్షానికి పాత్రులం అవుతాం. అలాంటి మోక్షమే తన రూపంగా కలిగినది అమ్మ. కాబట్టి అమ్మ సమపాళ్ళలో మనకి ఇచ్చినవి, వాటిని పాటించగలిగే శక్తిని కూడా ప్రసాదించమని, అలా అవి పాటిస్తుంటే తరువాత మోక్షానికి ~~మనల్ని ప్రాప్తులు~~ మనం పాత్రులమయ్యేలాగా దీవించమని, అలా అమ్మ తన దర్శనాన్ని మనకి ఇచ్చి, మోక్షాన్ని ఇవ్వమని కోరుతూ పూజించడం నా విధి.

23rd-feb-2011

Wednesday

(739) లాస్యప్రియా

లాస్యమే తనకి ఇష్టంగా కలిగినది ఎవరో ఆవిడే లలితాదేవి!
నృత్యం, నాట్యం, లాస్యం అని మూడు ఉంటాయి.

→ ~~[illegible]~~ నృత్యంలో ధ్వని తగ్గట్టు పాదాలు కదుపుతూ కళ్ళతో భావాలను చూపిస్తారు. ఇక్కడ అక్షరం, సాహిత్యం ఉండదు. ఇక్కడ ఒక్కరే చేస్తారు.

→ నాట్యం అంటే ఇద్దరు ఒక్కరో ఇద్దరో చేస్తారు. ఇక్కడ తాళం, మేళం, రాగం అన్నీ ఉంటాయి.

→ అయ్యవారైన శివుడు క్రోధంలో చేసే నృత్యాన్ని తాండవం అంటారు. శంకరుడు తాండవం చేస్తున్నప్పుడు కైలాసం అంతా అట్టుడుకి పోతుంది. అందరూ భయంలో శంకరుడికి నమస్కరిస్తూ ఉంటారు. అలా ఉన్న శంకరుడికి అమ్మవారు ఎదురుగా వెళ్ళగానే ఆ శంకరుడి క్రోధం, చల్లారుతూ ఉంటుంది. అలా ఆయన క్రోధాన్ని పూర్తిగా చల్లార్చడానికి అమ్మవారు

చేసే నృత్యం పేరు లాస్యం. అమ్మవారు చేసే లాస్యానికి మొదటి ప్రేక్షకుడు మొదలు శివుడు. మనం నృత్యాన్ని నేర్చుకుంటే ముందు అమ్మని ప్రేక్షకురాలిగా భావించి, మొదటి నృత్యం అమ్మ ముందు చేసి అమ్మ ఆశీర్వాదాన్ని పొంది తరువాత ముందుకు వెళ్తే చాలా మంచిది. అలా చేసే లాస్యం అమ్మకు చాలా ప్రియమైనది ఈ నామార్థం.

24th-feb-2011 — Thursday.

(740) లయకరీ. - లయమును చేయునది అని అర్థం.
మనం ఎప్పుడైనా సరే అమ్మవారిని పూజించేటప్పుడు మన మనస్సు అమ్మవారి మీద లగ్నం కాకపోతే అప్పుడు మనం అమ్మని మన మనస్సుని తనలో లయం చేసుకోమని, ఆ శక్తి నీకు ఉన్నా ఎందుకు నా మనస్సుని నీలో లయం చేసుకోవట్లేదు అని అడిగితే, అప్పుడు అమ్మ సంతోషంగా అలాగే నాలో లయం చేసుకుంటా అని ఆనందంగా చేసుకుంటుంది. మన మనస్సుని తనవైపు తిప్పుతుంది. అలా మనస్సుని, మన బుద్ధిని తన యందు లయం చేసుకునే శక్తి అమ్మకి ఉంది. కాబట్టి అమ్మని ఈ నామంతో పూజిస్తాం.

25th-feb-2011. — Friday

(741) లజ్జా — సిగ్గు తన రూపంగా కలిగినది ఎవరో, ఆవిడే లజ్జాదేవి అని అర్థం.
పెళ్లి అయ్యాక, అత్త ఇంటికి వెళ్ళినప్పుడు మొదట గడప దాటేటప్పుడు ఆ వధువు చెప్పాల్సింది మామగారి పేరు, మామగారి ఇంటికి నా భర్తతో వచ్చాను అని చెప్పాలి. మొదటి గడప దగ్గర మామగారి పేరు చెప్పాలి, రెండవ గడప దగ్గర భర్త పేరు చెప్పాలి.

లజ్జ రెండు రకాలు → ① అనుకూల లజ్జ — భర్త గురించి చెప్పేటప్పుడు వచ్చేది.
② ప్రతికూల లజ్జ — మనం ఏదైనా తప్పు చేస్తే, అది బయట పడేటప్పుడు వచ్చేది.

ఎలాంటి క్లిష్ట పరిస్థితిలో ఉన్నా సరే అమ్మని ప్రార్థిస్తే అమ్మ తప్పక ఆ కష్టాన్ని తొలగిస్తుంది. మనం ఎప్పుడూ కూడా ప్రతికూల పరిస్థితి

లోకి వెళ్ళకుండా మనల్ని మన వాక్కుగా ఉన్న ఆధిపం లోకి తీసుకొమ్మని అమ్మని అడుగుతూ, అమ్మని ఈ నామంతో పూజిస్తాం.

8th-March-2010. Thursday.

(743) భవదావ సుధావృష్టిః
భవ – ఈ లోకంలో (పుట్టడం)
దావ – దావాగ్ని.
సుధావృష్టిః – అమృత వర్షాన్ని కురిపిస్తుంది అమ్మ.

మనం చేసుకున్న పాపాలను బట్టి మనం జన్మలను ఎత్తుతూ ఉంటాం. అలా ఈ పుట్టుకను దావాగ్నితో పోల్చారు. ఆ దావాగ్ని ఎలాగైతే చెట్లని పెరుగుతూ వెళుతుందో అలాగే మనం చేసుకునే పాపాలను బట్టి మన జన్మలు పెరుగుతూ ఉంటాయి. మనల్ని పాపాలను నుంచి కాపాడమని అమ్మను కోరుకున్నప్పుడు అమ్మ మనల్ని ఆ దావాగ్ని నుంచి కాపాడు దానికి మామూలు వర్షం కాకుండా అమృత వర్షాన్ని కురిపిస్తుంది.

Imp:- ఎవరికైనా సరే ఆత్మహత్య చేసుకోవాలి అనే ఆలోచన వస్తే, వారు ఆ ఆలోచనలు మాని వేయడానికి అమ్మని ఈ నామంతో పూజించాలి. అప్పుడు వాళ్ళకి ఆ ఆలోచనలు పోయి ఎంతో ధైర్యం వచ్చి సమస్యలను ఎదుర్కొనే ధైర్యం వచ్చి, ఆ సమస్యలను ఎదుర్కొంటారు.

అమృత వర్షం అంటే చావును దరికి రానీయకుండా చేయడం. కాబట్టి మనోధైర్యాన్ని కోల్పోయేవాళ్ళు ఈ నామంతో పూజించాలి.

5th - March - 2011
Saturday

(744) పాపారణ్య దవానలా → పాప, అరణ్య, దవ, అనలా
పాపాలు అనే అరణ్యానికి అగ్ని లాంటిది అమ్మ.
పాపాలు అగ్నిలో పోస్తే, దావాగ్ని అరణ్యాన్ని తగలబెడుతుంది.
దావాగ్నిని అమ్మతో పోల్చాడు వ్యాసుడు.
~~అరణ్యానికి~~,
వాక్, మనః (క్రియ) కర్మలో - మూడు రకాల పాపాలున్నాయి.
వాక్ అంటే కంఠములోంచి చేరి లేనివిషయాలు ఉన్నట్లుగా కల్పించి చెప్పేవి వాక్పాపం చేసినట్లు.
మనస్సులో చేసే పాపం మనఃపాపం
కర్మ ద్వారా (క్రియ ద్వారా అంటే పనుల ద్వారా) చేసే పాపాలు అంటారు
సంచిత పాపం - అంటే అంటిపెట్టి ఉండే బాకీల లాంటిది.
ఆగామి అంటే రాబోయే పాపం.
ఇవి అంటే సంచిత పాపం, ఆగామి పాపం, ప్రారబ్ధ పాపం మన నుదుటన రాసిపెట్టి ఉన్నవి. అమ్మ పాదాలను నిరంతరం ధ్యానిస్తూ కొలిస్తే ఈ మూడు పాపాలను అమ్మ దావాగ్ని లాగా కాల్చేస్తుంది. ఈ మూడు పాపాలు మనకి తెలియకుండా నుదుటన రాసిపెట్టి ఉన్నవి. కాబట్టి మనకి తెలిసినవి చేయకుండా, తెలియనటువంటి కూడా మనల్ని కాపాడమని అమ్మని ఈ నామంతో ప్రార్థించాలి.

(745) (Monday) దౌర్భాగ్యతూలవాతూలా.
7th - March - 2011

దౌర్భాగ్యాలు ఎనిమిది (8) రకాలు.
దౌర్భాగ్యాలలో మొదటి రకం ఋణ దౌర్భాగ్యం. (అప్పు).
రెండవ రకం యాచన. (అడుక్కొని కోరికలు తీర్చుకునేవాడు).
గౌరవం అనేది మనం ఎప్పుడు యాచిస్తామో అప్పుడు మునిగిపోతుంది.
దౌర్భాగ్యతూలవాతూలా అంటే దౌర్భాగ్యాన్ని తొలగిస్తుంది అమ్మ, అది ఎలా అంటే దౌర్భాగ్యం మన చుట్టూరా దూదిలాగా చుట్టుకొని ఉంటే, అమ్మ గట్టిగా గాలి, తుఫాను లాగా చేసి, ఆ దూది ఎగిరిపోయేలాగా చేస్తుంది.
జరా - మూడవ దౌర్భాగ్యం (అంటే ముసలితనం). అలా ముసలి వాళ్ళని చక్కని పలకరింపు ఇచ్చి, సేవ చేయాలి. అది మంచి పద్ధతి.
జార - నాలుగవది. ఇది స్త్రీలకి సంబంధించింది. ఒకవేళ భర్త సంపాదించక, సంతానం చేతికి అందిరాకపోతే, అప్పుడు ఆ స్త్రీలు అనుభవించేది జార దౌర్భాగ్యం.

చోర - అయిదవ దౌర్భాగ్యం. (అంటే దొంగతనం, లేదా మోసం చేసేవారు). ఆ స్థితి అంటే దానిని ఎవరు చేసినా ఫలితం మనకి తగలకుండా, ఆ స్థితికి మనం వెళ్ళకుండా ఉండాలంటే అది చోర దౌర్భాగ్యం.
రోగ దౌర్భాగ్యం - ఇది ఆరవ దౌర్భాగ్యం.
ఏమాత్రం సహకరించని భార్య మనకి ఎప్పుడూ తగ్గని రోగం రెండూ ఒకటే అని శాస్త్రం చెప్పింది.
భుక్త అన్న భోజన దౌర్భాగ్యం - ఇది ఏడవది.
అంటే యజమాని తిన్నాక మిగిలినది మనం విపరీతమైన ఆకులలో తినడం భుక్త అన్న భోజన దౌర్భాగ్యం.
దరిద్ర దౌర్భాగ్యం - ఎనిమిదవది.
ఇవి ఏవీ మనకి రాకుండా ఉండాలని, ఒకవేళ మనకి ఏదైనా ఉంటే, అది తొలగిపోవాలని ఈ నామంతో ప్రార్థించాలి.

8th-March-2011: W. Tuesday

(746) జరాధ్వాంతరవిప్రభా
జరా - ముసలితనం
ధ్వాంత - చీకటి
రవిప్రభా - వెలుతురు. సూర్యకాంతి
అంటే ముసలితనం అనే చీకటికి వెలుతురు లాంటిది అమ్మవారు.

మన కళ్ళకి వస్తువులు కనిపించకపోవడం చీకటి యొక్క లక్షణం.
లోకంలో తల్లిదండ్రులకు పిల్లలు ఇచ్చే ప్రాధాన్యం, పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ప్రాధాన్యం రెండూ వేర్వేరు.
మన పిల్లలకు మనం ఇచ్చే ప్రాధాన్యం మన తల్లిదండ్రులకు మనం ఇవ్వం. మనకి పెద్దవాళ్ళకు ప్రాధాన్యం ఇచ్చినా కొంతమంది వాళ్ళకు ప్రాధాన్యం ఇవ్వలేదు అనుకుంటారు.
వృద్ధులు ఎలా జీవించాలో పురాణం స్పష్టంగా చెప్పింది.
(1) అడిగితే గాని ఏమీ చెప్పొద్దు. - ప్రతి విషయంలోను వేలు పెట్టొద్దు.
(2) ఏ వ్యాధిలో అయితే నువ్వు బాధపడుతున్నావో అది స్పష్టంగా చెప్పొద్దు. నీకు ముఖ్యంగా నీ అనారోగ్యాన్ని ప్రదర్శించవద్దు. వాళ్ళు వాళ్ళంతటగా నిన్ను చూసి మానసికంగా బాధపడాలి, వాళ్ళు తీసుకెళితే సరే.

(3) ఎంతటి కష్టమైనా అమ్మని ప్రార్థించాలి.
అమ్మా నాకు ఈ అతివార్థక్య దశలో నువ్వు కోటి సూర్య కాంతి కలిగిన దానివి కాబట్టి నాకు శక్తిని ఇచ్చి, ఎవ్వరిని బాధపెట్టకుండా చూడు, చీకటి లాంటి ఈ ముసలితనంలో వెలుతురు లాంటి శక్తిని ప్రసాదించి నన్ను ఉద్ధరించు అని ప్రార్థిస్తే ఆఖరికి పిల్లల సహాయం కూడా అక్కరలేకుండా అమ్మే మనల్ని కాపాడుతూ ఉంటుంది.

9th-March-2011 Wednesday.

(747). (శుద్ధలక్ష్మి) భాగ్యాబ్ధి చంద్రికా.

ఎప్పుడైనా సరే ఒకరిని పిలిచి / లేదా ఎవరైతే ఇష్టమో వాళ్ళని పిలిచి భోజనం పెడితే మనం ఏదైతే ఆశిస్తామో సొమ్ము, అది శుద్ధలక్ష్మి తో అయ్యి శుభమౌతుంది.
మోక్షలక్ష్మి అంటే మోక్షాన్ని ప్రసాదించేది అని అర్థం.
జయలక్ష్మి అంటే యుద్ధంలో జయం మాత్రమే కాదు, ఏ కార్యంలో అయినా జయం క
సరస్వతి (విద్యాలక్ష్మి) కూడా సంపద ఇస్తుంది. లేదా
శ్రీలక్ష్మి (ధనలక్ష్మి)
వరలక్ష్మి. - వరాలనిచ్చే సంపద లక్ష్మి.

ఇలా అష్టలక్ష్ములు కలిసిన సముద్రం భాగ్యాబ్ధి
చంద్రికా అంటే చంద్రుడి యొక్క వెన్నెల.
కాబట్టి భాగ్యాబ్ధి అనే సముద్రానికి వెన్నెల వంటిది అమ్మ అని అర్థం.

భాగ్యం

అమ్మ మనల్ని చూసి ఒక నవ్వు నవ్వితే, పౌర్ణమి రోజు వెన్నెలకి ఎలా అయితే అలలు ఎక్కువ ఎగుస్తాయో అలా అమ్మ నవ్వు అనే వెన్నెలను మన మీద ప్రసరిస్తే మనలో ఉండే అష్టలక్ష్ముల దీవెనలు కూడా వస్తాయి.

10th March-2011.

Thursday

(748) భక్తచిత్తకేకిఘనాఘనా.

భక్తుల యొక్క మనస్సు అనేది నెమళ్ళకి మేఘాల వంటిది అమ్మ

భక్త - భక్తులు, చిత్త = మనస్సు ; కేకి = నెమలి ; ఘనాఘనా = మేఘాలు

మనం ఏదైనా నేర్చుకోవాలని, తెలుసుకోవాలని అనుకుంటే గాంభీర్య దృష్టితో ఉండాలి తప్ప పరిహాసం చేసే దృష్టితో ఉండకూడదు. అది చాలా తప్పు.

నెమలికి నల్లని మేఘం (అంటే నల్లని మబ్బుని) చూస్తే చాలా ఆనందం. అప్పుడు అది ఆనందంలో పరుగులెత్తి అటూ ఇటూ దూకి, చల్లని గాలి దానికి తగలగానే అప్పుడు అది మొత్తం పురివిప్పి ఆడుతుంది. అలాగే మనం కూడా ఏమైనా చదివేటప్పుడు ఆ నామాన్ని ఆనందంగా అనుభవిస్తూ, చదవాలి. మనం అలా ఆనందంగా ఆ రూపాన్ని అనుభవిస్తూ చదివితే అమ్మ మేఘం లాగా వచ్చి మన మనస్సు కూడా ఆనందంలో పురివిప్పి ఆడేలాగా చేస్తుంది. అంటే మన మనస్సుని ఆనందంతో నింపేస్తుంది. మన మనస్సుని నెమలితో పోల్చినప్పుడు మనం అమ్మని నామాలతో ప్రార్థించడం, అమ్మని ఆ నామానికి తగ్గట్టు ఆ రూపంలో ఊహించుకుని చదవడం మనం చేసే క్రేంకారం అని అర్థం (నెమలి క్రేంకారం చేస్తుంది కదా!).

Imp: కామేశబద్ధ మాంగల్య సూత్రశోభిత కంధరా - ఈ నామాన్ని అనుసంపుటి చేస్తే పెళ్ళి కాని వాళ్ళకి పెళ్ళి తొందరగా అవుతుంది.

Imp: నెమళ్ళు మబ్బులను చూస్తే ఎంత ఆనందం పొందుతాయో అలాగే మన మనస్సుని నెమలితో పోల్చినప్పుడు, ఆ నల్లని మబ్బుని అమ్మతో పోలుస్తాం. నెమళ్ళు ఆ మబ్బుని చూసి ఆనందం పొందినట్టు మన మనస్సు కూడా అమ్మని తలుచుకొని, అమ్మ యొక్క గాలి మనకి తగిలినప్పుడు మన మనస్సు కూడా ఆనందంలో ఉప్పొంగిపోతుంది.